www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 29 జులై 2023
5
చిత్తూరు

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు విగ్నేశ్వర రావు, వినోద్ ,పద్మనాభ పిలై మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల పేరుతో ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం మంచిది కాదన్నారు. సచివాలయాల్లో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందికి పదోన్నతి కల్పించాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఓటర్ లిస్ట్కు సంబంధించి మార్పులు, చేర్పులలో నిబంధనలను పాటించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల అధికారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా స్థాయిలలో ఫారం 6, 7, 8 లలో ఉన్న మార్పులు, చేర్పులకు సంబంధించి కచ్చితంగా నివేదిక రూపొందించాలని, నియోజకవర్గాలలో సమస్యాత్మక గ్రామాల నివేదికలను పోలీసు అధికారుల నుంచి తీసుకొని పొందుపరచాలని అన్నారు. ఈవీఎంలు, వివి ప్యాడ్ లను సిద్ధం చేయాలని వాటికి సంబంధించి నివేదిక ఇవ్వాలని అన్నారు. హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ కార్యక్రమం ఆన్లైన్లో రాలేదంటే ఆఫ్లైన్లో నిర్వహించాలని దానికి సంబంధించి జిల్లా ఎన్రోల్మెంట్ అధికారులు అయిన జిల్లా కలెక్టర్లు తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ఎపిక్ కార్డుల ముద్రణకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఒకే చోట రెండు లేదా మూడు అంతకంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్లో ఉన్నచోట తగిన జాగ్రత్తలు ఉండేలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వివిధ ఎన్నికల అధికారులకు సంబంధించిన నివేదికలను పంపాలని అన్నారు. కన్స్యూమబుల్ ఐటమ్స్కు సంబంధించి తగిన జాగ్రత్త వహించాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ట్రైనింగ్ కు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఎన్నికలలో రెండు విడతలుగా జరిగిన వాటిలో ఏ ఏ ప్రాంతాల్లో ఎటువంటి ఆస్తులు సీజ్ చేయబడ్డాయి అనే విషయంపై దష్టి సాధించాలని అన్నారు. చిత్తూరు నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి రాజశేఖర్, ఎన్నికల డి టి బ్యూల,తదితరులు పాల్గొన్నారు.

వర్ష ప్రభావిత ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలి

ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వర్ష ప్రభావిత జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో వర్షాలు, నదుల్లో వరద ప్రవాహం, సహాయ పునరావాస కార్య క్రమాలపై శుక్రవారం వివిధ జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం జగన్ సమీక్ష నిర్వహించి వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి తాగునీరు, ఆహారం అందించాలని తెలిపారు. బాలింతలు, గర్భిణుల విషయంలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళకు పరిహారం, పంట నష్టాల వివరాలు సేకరించాలని సూచించారు. అందుబాటులో వైద్యులు, మందులు ఉండాలని ఉచిత నిత్యావసర సరుకులు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్పి వై.రిషాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

పారిశుద్ధ్య కార్మికులకు చెప్పులు పంపిణీ చేస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు (ఆప్కాస్) నవరత్నాలు కార్యక్రమంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులకు నవరత్నాల పథకాల అమలు, నమోదు అంశాలపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులు నవరత్నాల సంక్షేమ పథకాలకు అర్హులని, దీనికి సంబంధించిన అర్హత పత్రాలను సమర్పిస్తే పథకాల ద్వారా లబ్ధి కలుగుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు సర్టిఫికెట్ల మంజూరుకు నమోదు చేయించారు. అర్హత కలిగిన పారిశుద్ధ్య కార్మికులకు నవరత్నాల్లో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయించారు. ఆయా వార్డు పరిధిలో పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, సంక్షేమ కార్యదర్శులు కార్మికులకు అవసరమైన సర్టిఫికెట్లను నమోదు చేయించడంతో పాటు, సంక్షేమ పథకాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు పాదరక్షకులు, చేతి గ్లౌజులు మేయర్ ఎస్. అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి లు పంపిణీ చేశారు. త్వరలో పారిశుద్ధ్య కార్మికులకు సమదుస్తులు, ఆప్రాన్లు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగర మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా.లోకేష్, సీఎంఎం గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: జడ్జి

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రైవేట్ కల్యాణ మండపంలో కణ్ణన్ హైస్కూల్లో 7, 8, 9 వ తరగతి చదివే విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా విద్యార్థులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై విద్యార్థి దశలోనే పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో కూడా రాణించాలన్నారు. పిల్లలు మధ్యలో స్కూల్ డ్రాప్ అవుట్ కాకుండా ఉండాలని, ఈ గ్రామంలో మీ ఫ్రెండ్స్ ఎవరైనా స్కూల్ డ్రాప్ ఉంటే అలాంటి వారిని స్కూల్లో చేర్పించడానికి ప్రధానోపాధ్యాయ దృష్టికి తీసుకురావాలన్నారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి మీ తల్లిదండ్రులకు, మీరు చదివిన పాఠశాలకు, రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

ప్రకృతిని కాపాడుదాం..
పర్యావరణాన్ని రక్షించుకుందాం

చిత్తూరు: నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మొక్క నాటుతున్న మహిళా న్యాయమూర్తులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రకృతిని కాపాడుదాం.. పర్యావరణాన్ని రక్షించుకుందామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ప్రపంచ ప్రకృతి పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డిఆర్ఓ యన్. రాజశేఖర్తో కలసి కలెక్టరేట్లోని మహిళ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కలు నాటడం ద్వారా జీవితకాలం పెంచుకోవచ్చని చిత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమ దేవి పిలుపునిచ్చారు. ప్లాంటేషన్ డే కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జడ్జ్ క్వార్టర్స్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ వెంకట ప్రసాద్, సీఎంఎం గోపి, నగరపాలక అధికారులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. ప్లాంటేషన్ డే కార్యక్రమంలో భాగంగా నగరం మేయర్ ఎస్. అముద, కమిషనర్ డా. జె అరుణ నగరపాలక కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మేనేజర్ తనూజ, ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకట ప్రసాద్, నగరపాలక మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో అన్ని వార్డు సచివాలయాల్లోనూ మొక్కలు నాటారు. వృక్షాలు లేకపోతే మానవ మనుగడే లేదని చిత్తూరు డిఆర్డిఎ పిడి తులసి అన్నారు. శుక్రవారం చిత్తూరులోని టీటీడీసీ ప్రాంగణంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో డిఆర్డిఎ అధికారులు వెంకటేష్, రవి, మధు, సూరి, సరిత, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మొక్కలు పెంచి ప్రాణాలను హరిస్తున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు కృషి చేయాలని ఉపాధి హామీ ఏపీవో జాహ్నవి అన్నారు. శుక్రవారం మహిళా వన మహోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో ఎంపీపీ లతబాలాజీ, ఎంపీడీవో మోహన మురళీ ఆధ్వర్యంలో చాక లివాని గుంట, మండల కార్యాలయం ఆవరణంలో మహిళా సిబ్బంది మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మం డల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజ యవర్మ, వైద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు: మొక్కకు నీరు పోస్తున్న డిఆర్డిఎ పిడి తులసి

సోమల: నేటి మొక్కలు రేపటి సమాజానికి జీవనాధార మని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పూర్తిస్థాయిలో సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించి కాలుష్య రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టాలని ఏపీఎం శివ తెలిపారు. శుక్రవారం మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా సంఘాలలోని సభ్యులందరితో ఒక్కో మొ క్క నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. హడావిడిగా మొక్కలను తెప్పించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మమ అనిపిం చినట్లు, పూర్తిస్థాయిలో మహిళలకు మొక్కలను అందజేయలేదన్న విమర్శలు వచ్చాయి.

గంగవరం: పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహి ళలతో మొక్కలు నాటే కార్యక్రమం జడ్పిటిసి పార్వతమ్మ ఆధ్వర్యంలో చేపట్టినట్లు ఎంపీడీవో తాజ్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వెంకటరమణ, మండల విద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, ఈవోపీఆర్డీ కృష్ణ మూర్తి, వ్యవసాయ అధికారి హేమలత, వెలుగు ఏపీఎం నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మొక్కల పెంపకంతో ఆరోగ్యకర వాతా వరణం ఏర్పడుతుందని ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని బుక్కా పట్నం గ్రామంలో సర్పంచ్ మునిరాజారెడ్డి ఆధ్వర్యంలో మహిళా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బానాథన్, ఏపీవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ శివయ్య, టీపీ శ్రీనివాసులు, ఈఎన్ఎ మోహన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుడిపాల: మండల కేంద్రంలోని గుడిపాల గ్రామపంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, వైసిపి గుడిపాల మండల యువత అధ్యక్షుడు శింబు, వసంతపురం సర్పంచ్ రజినీకాంత్, స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా మణులతో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్ర రెడ్డి, నేతలు బాలమురుగన్, తహశీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు: మొక్కలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ షన్మోహన్

సోమల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటుతున్న వైద్య సిబ్బంది

రామకుప్పంలో మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్సీ భరత్

ప్రకృతి వ్యవసాయం అందరికీ ఆరోగ్యం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రకతి వ్యవసాయం ద్వారా పంటలు పండించి వాటి ఫలాలను పదిమందికి ఇచ్చినట్లయితే అందరూ ఆరోగ్యవంతంగా ఉండగలరని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎంపిక చేసిన 1205 మంది లబ్ధిదారులకు సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకతి వ్యవసాయాన్ని ఎక్కువగా ప్రోత్సహిస్తున్నాయని, కేంద్రం ప్రకతి వ్యవసాయ సంవత్సరం గా కూడా ప్రకటించడం జరిగిందని, ఈ సందర్భంగా అన్ని విధాలుగా ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు సుమారు 19 రకాల విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో తొమ్మిది రకాల నవధాన్యాలతో పాటు ఇతర కూరగాయలకు సంబంధించిన విత్తనాలు ఉంటాయని, వీటిని తీసుకున్న లబ్ధిదారులు వారికున్న పొలాలలో ఎటువంటి ఎరువులు లేకుండా ప్రకతి వ్యవసాయం ద్వారానే సాగు చేసి పలువురికి దీని గురించి వివరించి, వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్ కులాలకు సంబంధించి 1205 కుటుంబాలకు ఈ విత్తనాలను అందించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఇందులో 19 రకాలు ఒక్కో కిట్ ధర 9500 కు పైగా ఉంటుందని చిత్తూరు జిల్లాకు సంబంధించి 1.15 కోట్లు ఈ కార్యక్రమం కోసం వెచ్చిస్తున్నారని అన్నారు. ఇందులో సీడ్ టు సీడ్ కిట్, కిచెన్ గార్డెన్ కిట్, పిఎండిఎస్ ఉంటాయని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ఈ కార్యక్రమాన్ని మరింతగా విస్తరించాలన్నారు. ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

వినాయకం సేవలు మరువలేనివి

గతంలో చార్ ధాం యాత్రలో పూతలపట్టు మండలం, చిన్న బండపల్లి గ్రామానికి చెందిన వినాయకం దేశం కోసం చేసిన సేవలు మరువలేనివి అని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.శుక్రవారం ఉదయం పూతల పట్టు మండలం, చిన్న బండపల్లి గ్రామంలో ఐ టి బి పి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినాయకం స్మారక మందిరంలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం వినాయకం చేసిన సేవలను కొనియాడారు. 1985లో జన్మించిన వినాయకం ఐటిబిపిలో చేరి సేవలు అందించారు. 2013 జూన్ 25న చార్ ధాం యాత్రలో ప్రకతి వైపరీత్యం సమయంలో విశిష్ట సేవలు అందిస్తున్న సమయంలో వినాయకం హెలికాప్టర్ ప్రమాదంలో వీరమరణం పొందారని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు డిప్యూటీ కమాండెంట్ ఆయుష్ దీపక్,వినాయకం తో పాటు దేశం కోసం సేవలు అందించిన కార్తిక్, పారిశ్రామికవేత్త తలుపులపల్లిబాబు రెడ్డి, తహశీల్దార్ రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ.గౌరీ ప్రియ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ వినతి

జడ్పీ చైర్మన్కు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై యుటిఎఫ్ నాయకత్వం శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, జడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై జడ్పీ చైర్మన్తో యుటిఎఫ్ నాయకులు చర్చించారు. రాష్ట్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్లు జడ్పీ చైర్మన్ యుటీఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర నాయుడు, జనరల్ సెక్రటరీ జి.వి.రమణ, నాయకులు పి.సుధాకర రెడ్డి, పి.ఆర్.మునిరత్నం, ఎస్.రహానా బేగం, సి పి ప్రకాష్, ఎ కృష్ణ మూర్తి, రెడ్డెప్ప నాయుడు, మణి గండన్, ఏకాంబరం, ఈశ్వర్ మహేంద్ర, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వైద్యరంగంలో అగ్రస్థానంలో జీవరసాయన శాస్త్రం

ప్రజాశక్తి-క్యాంపస్: ఆధునిక వైద్యరంగంలో అగ్రస్థానంలో జీవ రసాయన శాస్త్రం ఉందని జాతీయ సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో "అడ్వాన్సెస్ ఇన్ బయోకెమిస్ట్రీ" అనే అంశంపై ఒక్క రోజు జాతీయ సదస్సును శుక్రవారం సెనెట్ హాల్లో నిర్వహించారు. జాతీయ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, పూర్వ విసి ఆచార్య రామ్మూర్తి, సైన్స్ కళాశాల అధ్యక్షులు ఆచార్య తలసీ రామకష్ణారెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్ మాట్లాడుతూ భౌతికశాస్త్రం, సూక్ష్మ పరిజ్ఞాన శాస్త్రం అనుసంధానంతో కలిగే జీవ రసాయన శాస్త్ర అభివద్ధి, ఉపయోగాలను వివరించారు. ఐఐటి ప్రొఫెసర్ ఆర్ సురేష్ మాట్లాడుతూ సాధారణ వాపు క్యాన్సర్, దాని నివారణలో క్లినికల్ మార్కర్ అయినటువంటి పిఈఎల్పి వన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఓవీఎస్ రెడ్డి, ఆచార్య ఎస్ డి ఎస్ మూర్తి, ఫార్మసిటికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అప్పారావు, ఆచార్య రామమూర్తి, డా. బాలాజీ, పరిశోధకులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారాలు 2024 కొరకు దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, అధికారిణి నాగ శైలజ శుక్రవారం తెలిపారు. వివిధ రంగాలలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన 18 సంవత్సరాలలోపు బాల బాలికల నుంచి ఈ దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, సామాజిక సేవా రంగం, ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ , సాంస్కృతిక సాంప్రదాయాలు తదితర రంగాలలో ప్రతిభ కనబరచబడిన బాల బాలికలు ఆగస్టు 31వతేదీ లోపు అధికారిక ఈ క్రింది వెబ్సైటు: https://www.awards.gov.in ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. Website: http:/awards.gov.in ద్వారా బాలల నుండి ధరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ నాయకులు గోపీనాథ్, ముక్తార అహ్మద్ శుక్రవారం డిఇఒను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను డీఈవో దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డీఈఓ కు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఎన్సీసీలో శిక్షణ పొందితే దేశభక్తి అలవడుతుంది

ఎన్సీసీ క్యాంప్లో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా

ప్రజాశక్తి-క్యాంపస్ : ఎన్ సీసీలో శిక్షణ పొందితే దేశభక్తి, ధైర్య, సాహసాలు చిన్నవయస్సులోనే అలవడుతాయని రాష్ట్ర పర్యాటక క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. తిరుపతిలోని స్థానిక వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని ఎన్సీసీ యూనిట్లను మంత్రి రోజా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. మధుసూదన్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఎన్సిసిలో చేరి సేవాభావంతో మెలుగుతున్న విద్యార్థులకు రాష్ట్ర మంత్రి రోజా ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు, శిక్షకులతో కలిసిమెలిసి తిరిగి సందడి చేసి వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్సిసి పాత్ర, ప్రాముఖ్యత, సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజల్లో దేశభక్తి విద్యార్థి దశలోనే రావాలని కోరారు. ఎన్సీసీ లో శిక్షణ పొందితే దేశభక్తి, ధైర్య, సాహసాలు చిన్నవయస్సులోనే అలవడుతాయని తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1948 లో ఓ ప్రత్యేక చట్టం రూపొందించారని, విద్యార్థులు, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, ధైర్య సాహసాలు పెంపొందించే వ్యవస్థగా ఎన్సిసి నిర్మాణమైందన్నారు. బంగారు పతకం సాధించిన రజితను అభినందిస్తూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్సిసి ఎయిర్ కమాండర్ కల్నల్ వి.మధుసూదన రెడ్డి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్సిసి డైరెక్టర్లు, క్యాడేట్లు పాల్గొన్నారు.

టిడిపికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది: మంత్రి

ప్రజాశక్తి-పుంగనూరు: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని రాష్ట్ర అటవీ, భూగర్భ గనుల, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పుంగనూరు మున్సిపాలిటీలో రెండో రోజు వార్డు బాట కార్యక్రమం ఏడు వార్డులలో మున్సిపల్ ఛైర్మన్ అలీం భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డు బాటలో భాగంగా ప్రజలందరినీ కలుస్తున్నానని వారి నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు వివిధ పథకాలు అందించడంతో అందరికీ సీఎం దగ్గరయ్యాడని చెప్పారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు వైసీపీ మరింత చేరువ అవుతుందని తెలిపారు. ప్రజలకు ఇంత చేరువవుతుంటే చంద్రబాబు పుత్రుడు నారా లోకేష్, దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్‌లు చేస్తున్న తిట్ల పురాణాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు, తిరిగి అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాన్ని కూడా వారు చెప్పే స్థితిలో లేరన్నారు. టిడిపి నేతలు సీఎం జగన్‌ను, వైసీపీ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఇదే విధానం టిడిపిలో కొనసాగితే వైసీపీ విజయం గతం కంటే సులువుగా ఉంటుందన్నారు. టిడిపికి గతంలో వచ్చిన 23 సీట్ల కన్నా ఈసారి సింగల్ డిజిట్లో నిలుస్తారని చెప్పారు. ప్రజలందరూ సీఎం జగన్‌కు అండగా నిలుస్తారని, మరో సారి విజయం సాధిస్తామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వార్డు బాటలో మంత్రి దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి, జానపద కళల అభివద్ధి ఛైర్మన్ కొండవీటి నాగభూషణం , మూడ ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, వైసీపీ నేత ఎంఆర్‌సి రెడ్డి, రాయల్ జగదీష్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యలను మంత్రికి తెలుపుతున్న స్థానిక ప్రజలు

పంపిణీకి సిద్ధంగా రాయితీ విత్తనాలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాలలో రాగి విత్తనాలు సబ్సిడీ ధరతో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. శుక్రవారం ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ రెండు కిలోల రాగి విత్తనాల బ్యాగు అసలు ధర రూ. 69.50 అని, రాయితీ రూ.34.75, రైతు రూ.34.75 లు చెల్లిస్తే విత్తనాల బ్యాగు పొందవచ్చని, ఈ రెండు కేజీల రాగి విత్తనాలు ఒక ఎకరా సాగుకు సరిపోతాయని, మండలానికి మూడు క్వింటాల రాగులు వచ్చాయని తెలిపారు. ఆధార్ కార్డు, పాస్ బుక్ తీసుకువచ్చి పేర్లు నమోదు చేసుకొని రాయితీ రాగి విత్తనాలు కొనుగోలు చేయవచ్చునని, తక్కువ ఖర్చుతో రాగి పంట సాగు చేయవచ్చునని, రాగులు పండిన తర్వాత ప్రభుత్వం కిలో రూ.38 చొప్పున కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సోమల: ఆగస్టు రెండవ వారంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధనలో భాగంగా నిర్వహించనున్న విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మండల కేంద్రమైన సోమల బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ యువజన విభాగ అధ్యక్షులు మాటూరి మురళి, ఇతర సభ్యులు శుక్రవారం పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగిలీశ్వర, సీనియర్ నాయకులు ప్రకాష్, అర్జున్, సుబ్రమణ్యం, నరసయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకువారి పల్లెలో స్టోన్ ప్లాంటేషన్

స్టోన్ ప్లాంటేషన్‌కు పూజ నిర్వహిస్తున్న సింగిల్ విండో ఛైర్మన్

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం చెరుకువారిపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో ఇటీవల నిర్వహించిన రీ సర్వేలో భాగంగా వైఎస్ఆర్ జగనన్న భూ రక్ష కింద స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. డ్రోన్ సర్వే ద్వారా రీ సర్వే నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేటు రైతుల భూముల సర్వే నెంబర్లను పూర్తిస్థాయిలో రీ సర్వే చేయడం జరిగిందని, ప్రస్తుతం స్టోన్ ప్లాంటేషన్ ద్వారా రాళ్లు నాటడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, వీఆర్‌వో పురుషోత్తం, సచివాలయ సర్వేయర్ సతీష్, వైసీపీ నాయకులు హరి, మునిరాజా, వీఆర్ఏ గంగయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగరాజు

ప్రజాశక్తి-సోమల: ఆగస్టు రెండవ వారంలో పుంగనూరు శాసనసభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమల మండల పర్యటన(పల్లె బాట) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శుక్రవారం ఆవుల పల్లె సచివాలయంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని మండల స్థాయి అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ప్రజా సమస్యలు, అసంపూర్తి నిర్మాణాలు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మ గారి పల్లి, పేటూరు, ఆవులపల్లి, 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీల సర్పంచ్లు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-సోమల: సోమల ఎస్సైగా వెంకట నరసింహులు శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన బైరెడ్డిపల్లి మండలం ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ వెంకట నరసింహులు

అందరికీ సంక్షేమ పథకాలు అందాలి

మండల నాయకులతో మాట్లాడుతున్న మునితుకారం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పీఏ మునితుకారం మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు, అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ శేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు దేవుల పల్లి హరినాథ్ రెడ్డి, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, మండల కన్వీనర్ చెంచు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజు ఆరాధన ఉత్సవం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండల కేంద్రంలో సద్గురు త్యాగరాజు ఆరాధన ఉత్సవం నాయిన బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లా అధికార ప్రతినిధి, బంగారు నారాయణస్వామి, డాక్టర్ టి.రఘునాథ్‌లు మాట్లాడుతూ త్యాగరాజ స్వామి వారు నాద బ్రహ్మగా, రామ భక్తుడిగా ఉండటమే కాక శ్రీరాములపై కీర్తనలు రచించారన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పి. చంద్రశేఖర్ ఆచారి, బి వేణుగోపాలాచారి, వడ్డెర సంఘం కే.వెంకటరమణ, డి. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు కేంద్రం బాధ్యత వహించాలి

ప్రజాశక్తి-పలమనేరు: మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ డిమాండ్ చేసింది. అందులో భాగంగా శుక్రవారం ఆ సంస్థ మహిళా విభాగం మహిళలు పెద్ద ఎత్తున పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టి బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం, అన్నపూర్ణ, హేమలత, భూదేవి, సోము, పార్థసారథిలు మాట్లాడుతూ రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద మహిళలను నగ్నంగా ఊరేగించి ఆపై అత్యాచారం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి ఇటువంటి ఘటనలు గతంలో అనేకం జరిగాయని బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటం బావ్యం కాదన్నారు. ఆ సంఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు. మునెమ్మ, సరస్వతి, రత్నమ్మ, శారద, శ్యామల, భూలక్ష్మి పాల్గొన్నారు.

నగరి: దేశములో పెట్రేగి పోతున్న మతోన్మాద తీవ్రవాదం నశించాలని, ఎస్సీ ఎస్టీ మైనారిటీలపై జరిగే దాడులను ఖండించాలని, గిరిజన మహిళలను నగ్నంగా చేసి మానభంగం చేసి, హత్య చేసిన మానవ మగాలను ఉరితీయాలను కోరుతూ నగరిలోమైనార్టీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలతో నగరి టవర్ క్లాక్ సెంటం లో మానవ హారం నిర్వహించారు.

పలమనేరు: నిరసన తెలుపుతున్న జాతీయ మానవ హక్కులు నాయకులు

సబ్ జూనియర్ ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-పలమనేరు: జిల్లా సబ్ జూనియర్ ఫుట్‌బాల్ బాలుర జట్టును శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఎంపిక చేశారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 70 మంది పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ కిషోర్ మాట్లాడుతూ ఇక్కడ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు తిరుపతిలో జరిగే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జట్టుకు ఎంపికైన వారిలో అలెన్, తకిబ్, అఫ్రిన్, సాయి కిరణ్, సింహాద్రి, తనాయ్, ఏసు ప్రభు, యస్వంత్, వరుణ్, లక్ష్మణ్, నాయీమ్, గౌతమ్, ఉస్మాన్, రాము, వెంకటనారాయన, జాస్వాన్, కష్ణ చైతన్యలు ఉన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు హేమంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి డా.ఎం.పవన్ కళ్యాణ్, డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ విజయ్ శేఖర్ రెడ్డి, శంషీర్, పీడీలు అల్తాఫ్, మురళీధర్, అజీమ్, పవన్, కిరణ్ పాల్గొన్నారు.

అప్పులతో రాష్ట్ర భవిష్యత్తు అంధకారం: మాజీ మంత్రి

ప్రజాశక్తి-వి.కోట: ఒక్క అవకాశం పేరుతో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని, ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టి వేసిందని మాజీ మంత్రి అమర్‌నాథ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ఐదు రోజులపాటు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రంగనాథ్ తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు గోనుమాకులపల్లి నుంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అమర్‌నాథ రెడ్డికి ప్రజల నుంచి విశేష స్పందన, అపూర్వ స్వాగతం లభించింది. తొలుత గ్రామంలోని ఆలయంలో పూజలు చేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం తప్పదన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలను టిడిపి కైవసం చేసుకుని తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడం తథ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కక్షగట్టి వారికి వస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు తొలగించడం, అమ్మఒడి రానివ్వకుండా చేయడం, కట్టుకున్న ఇళ్లకు బిల్లులు చెల్లించకపోవడం లాంటి అనేక ఇబ్బందులను వైసీపీ ప్రభుత్వంలో పథకాలను తొలగించి లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని పలువురు వారి దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.నియోజకవర్గంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న కార్యక్రమం కావడంతో పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి, వి.కోట మండలం నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై కార్యకర్తల్లో జోష్ నింపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రాంబాబు, ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వి.కోట మండలంలోని గోనుమాకులపల్లి గ్రామంలో మాజీ మంత్రి అమర్‌నాథ రెడ్డి ఇంటింటికీ వెళ్లే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బైరెడ్డిపల్లిలోని బాట గంగమ్మ గుడి వద్ద చేరుకున్నారు. మండలంలోని టిడిపి నాయకులు కిషోర్ గౌడు, సుబ్రహ్మణ్యం శెట్టి అధ్యక్షతన గంగమ్మ గుడి వద్ద గొల్ల చీమలపల్లి శంకరాచార్యులు, చిక్కనపల్లి చిట్టి బాబు టిడిపిలో చేరారు. దీంతో వారికి అమర్‌నాథ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మండలంలోని టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడిపాల: మండల కేంద్రంలోని రాసనపల్లి గ్రామంలో డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ఇంటి వద్దకే వైద్యం అందించడం ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు శిరీష, శిల్ప, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వల్లిగట్లలో 'జగనన్న సురక్ష'

సోమల: మండలంలోని వల్లిగట్ల సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో గ్రామసభను నిర్వహించారు. గ్రామ సభలో 402 మందికి వివిధ రకాలైన ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం అధికారులు, పలువురు మహిళలు, గ్రామస్తులు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు బాలకష్ణ, రవీంద్రనాథ్ రెడ్డి, అమాస మోహన్, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: గ్రామీణ ప్రాంత నిరుపేదలకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని టేకు మంద, తగ్గు వారి పల్లి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ బెన్ రాజ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజా, వైస్ ఎంపీపీ శిరీష రెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్‌నాథ్, మండల కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, సర్పంచులు రత్నయ్య, వాణి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ కంపెనీ ప్రారంభం

ప్రజాశక్తి-నగరి: పట్టణంలో నూతనంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉపశాఖ కార్యాలయంను శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి నగరి ప్రజలకు హెల్త్ ఇన్సూరెన్స్ వారిచే ఆరోగ్య బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా అందరికీ అందుబాటులో అందజేయబడునని జోనల్ మేనేజర్ దామోదర తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏరియా మేనేజర్ ప్రవీణ్ సింగ్, ముఖ్య అతిథిలుగా ధనంజయలు నాయుడు, అసిస్టెంట్ ఏరియా మేనేజర్ అరవింద్, డివిజనల్ మేనేజర్ మోహన్ రెడ్డి, సేల్స్ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి జగన్

ప్రజాశక్తి-నగరి: రాయలసీమ ద్రోహి జగన్ అని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ ఎద్దేవా శుక్రవారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం ఒక్క జీవోతో సీమలో 102 సాగునీటి ప్రాజెక్టులు రద్దు చేశాడని ఆరోపించారు. సీమ ప్రాజెక్టలకు 5 ఏళ్ల టిడిపి పాలనలో రూ.12,411 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ పాలనలో కేవలం రూ.2011 కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. జగన్ పోతేనే రాయలసీమ బాగుపడుతుందని అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ కు తెలుగుదేశం హయాంలో రూ.4182 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ కేవలం రూ.515 కోట్లు ఖర్చుపెట్టి ,2020 నాటికి పూర్తి చేస్తామన్న హామీ ఏమైనట్టు..?, గాలేరు–నగరి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం టిడిపి ప్రభుత్వంలో రు.1546 కోట్లు ఖర్చు పెడితే, వైసీపి కేవలం రూ.443 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి వదిలేసిందని, రాయలసీమలోని 102 ప్రాజెక్ట్ ల పనులు ఆపేసి ,కాంట్రాక్ట్ సంస్థలకు బ్యాంక్ గ్యారంటీలు వెనక్కి ఇచ్చేసారన్నారు.సీమ ప్రాజెక్టుల పనులు ఆపేసినవారు రాయలసీమ ద్రోహి కాక, రక్షకుడు అవుతాడా? జగన్ పాలన పోవాలి,తెలుగుదేశం వస్తేనే రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు.

ఎంపీపీకి ముందస్తు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప పుట్టిన రోజు సందర్భంగా చిత్తూరు జిల్లా డిసిసిబి ఛైర్మన్ మొగసాల రెడ్డమ్మ కృష్ణమూర్తి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, బైరెడ్డిపల్లి పంచాయతీ నాగిరెడ్డిపల్లి నాయకులు ఎం.శివన్న, పాపన్న, చలపతి, ఆర్.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ కూడలిలో కేక్ కటింగ్, సన్మాన కార్యక్రమం జరుగునని, బైరెడ్డిపల్లి మండల సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా చిత్తూరు జిల్లా డిసిసిబి ఛైర్మన్ కోరుతున్నారు.

సచివాలయం తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి-సోమల: మండలంలోని వల్లిగట్ల సచివాలయాన్ని ఎంపీడీవో నాగరాజు, ఎంపీపీ ఈశ్వరయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వారు సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బంగారు ఆభరణం వితరణ

బంగారు ఆభరణాన్ని ఆలయ అధ్యక్షునికి అందిస్తున్న దాత

ప్రజాశక్తి-కార్వేటినగరం: స్థానికంగా వెలసిన శ్రీ ద్రౌపదీ అమ్మవారికి కార్వేటినగరం వాసి, అమెరికా టెక్సాస్ యూనివర్సిటీలో ప్రముఖ శాస్త్రవేత్త అయిన డాక్టర్ పుదూరు జగదీశ్వరన్, రేఖ దంపతులు రూ.2.87 లక్షల విలువ చేసే 41 గ్రాముల బంగారు ఆభరణాన్ని ఆలయ అధ్యక్షుడు పోకల సోమనాధ్‌కి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ పుట్టిన ఊరు, స్థానికంగా ఉన్న ఆలయాలను ఎప్పటికీ మరిచిపోకూడదని అన్నారు. గొప్ప శాస్త్రవేత్తగా ఎదగడానికి కారణమైన తన జన్మభూమి కార్వేటినగరానికి ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దాతల దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనలు అందించారు. ఆలయ అధ్యక్షుడు దంపతులకు స్వామి వారి ప్రసాదాలను అందించారు. దాతలను ఆలయ అధ్యక్షుడు శాలువాలు కప్పి సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు బాబురెడ్డి, క్రిష్ణమూర్తి, గ్రామస్తులు విజయకుమారి పిళ్లై, హేమాద్రి పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

ఎస్ఐని సన్మానిస్తున్న వైసీపీ నేతలు

ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం మండల నూతన ఎస్ఐ శ్రీనివాస్‌ను వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో వైసీపీ ప్రజా ప్రతినిధులు ఎస్ఐకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పరిరక్షించాలని వారు కోరారు. అదేవిధంగా తమిళనాడు బియ్యం, కర్ణాటక మద్యం, గంజాయి, నాటు సారా, ఇసుక తదితర అక్రమ రవాణాను అరికట్టాలని వారు కోరారు. జడ్పిటిసి నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, వైసిపి మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్‌లు మురళి, రాజగోపాల్, రాజేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ మంజునాథ్ పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఎస్ నడింపల్లి పంచాయతీ కనకమంద గ్రామంలో శనివారం, ఆదివారం చెన్నమల్లుతాత, నవగ్రహ, నాగ దేవతల ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు విఘ్నేశ్వర పూజ, గణపతి, లక్ష్మీ, నవగ్రహ హోమాలు, తీర్థ ప్రసాద వినియోగం, ఆదివారం గోపూజ, హోమాలు, చెన్న మల్లయ్య తాత, పరివారమూర్తుల ప్రతిష్ట మహాదీపారాధన, గోపుర పూజ, మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు, కార్యక్రమాన్ని భక్తాదులు విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

ఆగస్టు 4న ధర్నా

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆగస్టు 4న నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయాలని జిల్లా పారిశుధ్య కార్మికుల కోశాధికారి మధు శుక్రవారం అన్నారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ జీవో నెంబర్.57,132,680 ల ను అన్ని జిల్లాలలో అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నాలో గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొని జయప్రదం చేసి, రాష్ట్ర కమిటీ పిలుపు పాటించాలని తెలిపారు. మన రాష్ట్ర నాయకత్వం అందరూ కలిసి కట్టుగా సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టాలన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

పట్టుకున్న నిందితులతో పోలీసులు

ప్రజాశక్తి-శాంతిపురం: రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పలమనేరు ఎస్పిడిఒ ఎన్.సుధాకర్ రెడ్డి ఉత్తర్వులతో కుప్పం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ సూచనలపై శుక్రవారం కుప్పం–కేజీఎఫ్ రోడ్, 64 పెద్దూరు గ్రామ సమీపంలో పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ బొలేరో వాహనంలో రూ.2,10,600 విలువ కలిగిన 3360 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై డి మునిస్వామి తెలిపారు. అరెస్టైన వారిలో తమిళనాడు రాష్ట్రం, న్యూ పేట్, తిరుపత్తూర్ జిల్లా, శివరాజ్ పెటై గ్రామానికి చెందిన వేలుమణి రాజ(25), హుస్సేన్(25)లు ఉన్నారు. వీరిద్దరూ కలసి కర్ణాటక మద్యాన్ని అక్రమంగా ఆ రాష్ట్రం నుండి కుప్పం వైపు తీసుకొస్తుండగా, స్వాధీనం చేసుకొని, ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

హైకోర్టు లాయర్‌పై హత్యాయత్నం

ప్రజాశక్తి-పలమనేరు: కొత్తపేట ఎద్దుల సంత వీధిలో నివాసం ఉంటున్న ప్రముఖ హైకోర్టు లాయర్ షేక్ షరీఫ్‌పై ఆయన నిర్వహిస్తున్న దుకాణంలో శుక్రవారం హత్యాయత్నం జరిగిందని, తన తల్లి వహీదా మామ రఫీ తనను నానా దుర్భాషలాడుతూ చంపేస్తామంటూ కత్తెర అద్దం ముక్కతో హత్య చేసేందుకు ప్రయత్నించారని లాయర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ సమయంలో తన బంధువులు అడ్డుకొని రక్షించారని లేదంటే నన్ను చంపేసేవారని, తను నిర్వహిస్తున్న షాపులో అద్దాలు, ఫర్నీచర్, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని తెలిపారు. ఘటనపై పోలీసులు చర్యలు చేపట్టి న్యాయం చేయాలని ఆయన కోరారు.

రాగి సాగులో అధిక దిగుబడి

రాగి సాగును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారిణి హేమలత

ప్రజాశక్తి-కార్వేటినగరం: వేరుశనగ పంటలో అంతర పంటగా రాగి పంట సాగు చేయడంతో అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్కేవీబీ పేట గ్రామంలో రైతు అంతర పంట రాగి సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ రబీలో రాగి సాగు అనుకూలమైందని, రాగి పంటను రైతులు వేరుశనగ పంటలో సాగు చేయడంతో మంచి దిగుబడి సాధించి లాభాలను పొందవచ్చన్నారు. ప్రతి రైతు అనుకూలంగా ఉన్న పొలాల్లో రాగి పంట సాగును విస్తరింప చేయాలని సూచించారు. అనంతరం పంట సాగులో చీడ, పీడ నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులకు రాగి విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు గాయత్రి, హేమాద్రి, రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాల ఏకరి కులస్తులను ఆదుకుంటా

కుమార్ రాజాను సన్మానిస్తున్న సోమందేపల్లి మండల పాల ఏకరి కులస్తులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పాల ఏకిరి కులస్తులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజా అన్నారు. శుక్రవారం రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్‌ను తన స్వగహంలో సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలానికి చెందిన పాల ఏకిరి కులస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల పాల ఏకిరి సంక్షేమ సంఘం అధ్యక్షులు మురళీధర్ నాయుడు మాట్లాడుతూ జమీందారీ వంశానికి చెందిన కుమార్ రాజా రాష్ట్రకార్పొరేషన్ ఛైర్మన్ కావడం సంతోషమని, రాష్ట్రంలో ఉన్న పాలఏకిరి కులస్తులందరినీ ఏకతాటిపై నడపగలిగే సత్తా ఉన్నవ్యక్తి కుమార్ రాజా అని ప్రశంసించారు. కార్యక్రమంలో పాల ఏకిరి సంక్షేమ సంఘం కార్యదర్శి అరుణ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడు మారుతీ, పాల ఏకిరి కుల సంఘ నాయకులు మహేష్, నాగరాజా, గోపి, శ్రీకాంత్, ప్రతాప్, మారుతీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ ప్రార్థన మందిరం ప్రారంభం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామంలో శుక్రవారం సిఎస్ఐ ఇమాన్యుల్ సెంట్రల్ క్రైస్తవ ప్రార్థన మందిరాన్ని జార్జి స్టీఫెన్ మద్రాసు బిషాఫ్ ఇన్ మద్రాసు, యమునా జార్జ్ స్టీఫెన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి క్రైస్తవ మందిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సౌకర్యార్థం చర్చిని అన్ని విధాల ఉపయోగపడేలా నిర్మించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ జాన్ సెల్వరాజ్, కళ్యాణి సెల్వరాజ్, పాస్టర్ అబెల్ ప్రభు, సెక్రటరీ యాకూబ్, కాంట్రాక్టర్, ట్రెజరర్ రాజీవ్ చంద్రబోస్(చిన్ని) పాల్గొన్నారు.

DOCUMENT LOST

This is to inform General public that the I have lost my property original link document bearing **Document No. 2116 of 1986(SRO,Chittoor)** while shifting my house on 26.07.2023. It was lost by me beyond recovery, If any body found the said document Please handover to me or Chittoor 1 town police station.

E.SEKHAR
S/o E.Raghunath Naidu
25/385,Gangasagaram,Chittoor,
Chittoor Dist, AP, Cell:**7204314305**